గంధపు చెక్కలు స్వాధీనం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

స్వాధీనం చేసుకున్న గంధపు చెక్కలు

గంధపు చెట్లను నరికి వాటిని చిన్నచిన్న ముక్కలుగా చేసి కర్నాటక రాష్ట్రానికి అమ్మేందుకు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ద్విచక్ర వాహనంలో తీసుకెళ్తున్న గంధపు చెక్కల ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ గోరంట్ల పట్టణం రావికుంట చెరువు సమీపంలో నివాసం ఉన్న దేశయ్య, అతని కుమారుడు గజేంద్ర చిలమత్తూరు మండలం కొడికొండ గ్రామ శివారులోని అడవిలో దొంగతనంగా గంధపు చెట్లను నరికి తీసుకొచ్చిన తీసుకొచ్చిన దుంగలను చిన్నచిన్న ముక్కలుగా చేసి కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణానికి అమ్మటానికి వెళ్తున్న సందర్భంలో బూదిలి పంచాయతీ గొల్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.

వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, అధికారులు

అర్హులందరికీ ప్రభుత్వ సాయం

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందిస్తున్న లబ్ధిని అర్హులందరికీ అందిస్తున్నట్లు కలెక్టర్ అరున్‌బాబు పేర్కొన్నారు. తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ద్వైపాక్షిక నగదు బదిలీ కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపీ గోరంట్ల మాధవ్, సహకార బ్యాంకు ఛైర్మన్ లిఖిత, డిఆర్ఒ కొండయ్య, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరమ్మ, జిల్లా అగ్రి బోర్డ్ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఒక్కలిక కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నళిని, ఎంపిపి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక నగదు బదిలీ చెక్కును అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రమేష్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, నోడల్ అధికారి శివారెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు. పుట్టపర్తి నుంచి కలెక్టర్ అరుణ్‌బాబు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మాత , శిశు మరణాలు సంభవించ కూడదన్నారు. బయట ఉన్న విద్యార్థులను వంద శాతం పాఠశాల, కళాశాలకు చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఈనెల 30వ తేదీన అన్ని జిల్లాల జగనన్న కాలనీలను ప్రారంభించనున్నారని చెప్పారు. ఆయా కాలనీల్లో ప్రతి లేఅవుట్‌కు స్వాగత ద్వారం(వెల్కమ్ ఆర్చ్) ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత మార్గ సూత్రాలకు అనుగుణంగా స్వాగత ద్వారాలు నిర్మించాలని ఆదేశించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో బడి బయట ఉన్న విద్యార్థులను వెంటనే తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో చెర్పించేలా చర్యలు చేపట్టమన్నారు. ఈ సమావేశంలో సిపిఒ విజయ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఒ, ఎస్వీ కృష్ణారెడ్డి, డిసిహెచ్ఒ తిపేంద్ర నాయక్, ఎస్ఈ పిఆర్ గోపాల్ రెడ్డి, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పురం'లో ఫ్యాన్ రిపేరీ అయ్యేనా..?

హిందూపురంలో అధికార వైసిపి విభేదాలు వీడటం లేదు. ఇప్పటికీ నేతల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని చెక్ పెట్టేందుకని ఇటీవలనే నియోజకవర్గ సమన్వయకర్తను మార్చారు. అయినా ఫలితం ఆశించిన మేరకు కనిపించడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగానూ ఇవి స్పష్టంగా కనిపించాయి. ఈ నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నాడు హిందూపురం పర్యటనకు విచ్చేస్తున్నారు. ఆయన పంచాయితీతోనైనా పురం వైసిపి రాజకీయం దారికొస్తుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

◆ సమన్వయకర్త మారినా అదేతీరు

◆ మంత్రి పెద్దిరెడ్డి పర్యటనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ముందు నుంచి గ్రూపు రాజకీయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గ్రూపు రాజకీయాలకు చెక్‌పెట్టేందుకే 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవీన్ నిశ్చల్‌ను కాదని రిటైర్డు అధికారి మహమ్మద్ ఇక్బాల్‌ను పోటీలోకి దింపారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ఆ వెంటనే వైసిపి అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవినిచ్చారు. నియోజకవర్గ సమన్వయకర్తగానూ నియమించారు. అప్పటి నుంచి ఆయన అక్కడే ఉంటూ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. అయితే స్థానిక నాయకులకు, ఈయనకు మధ్య పొసగలేదు. విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గ్రూపు తగాదాల్లోనే రామకృష్ణారెడ్డి అనే నాయకుడి హత్య జరిగింది. దీంతో విభేదాలు మరింత రచ్చకెక్కాయి. దీనిపై ఇక్బాల్‌పైనే ఆరోపణలు వెళ్లాయి. ఆ తరువాత కూడా అధిష్టానం జోక్యం చేసుకుని సమన్వయం చేసేందుకు ప్రయత్నించింది. అయినా ఫలితం లేకపోవడంతో ఇటీవలనే ఆయన్ను తప్పించారు. దీపికను సమన్వయకర్తగా నియమించారు. ఈమె బిసి సామాజికవర్గానికి చెందినది అయిన్పటికీ భర్త రెడ్డి సామాజికవర్గం. ఈయన ద్వారా పార్టీలో సమన్వయం తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కాని మార్పు జరిగినా పార్టీ నేతల మధ్య తీరు మారలేదు. మున్సిపల్ ఛైర్మన్‌కు తక్కిన వారికి మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలోనూ మున్సిపల్ ఛైర్మన్ కాకుండా నియోజకవర్గ సమన్వయకర్త అయిన దీపికనే జెండాను ఎగురవేశారు. దీంతో మరోమారు నేతల మధ్య విభేదాలు పెరిగాయి. ముందు నుంచి స్థానికంగానున్న నవీన్ నిశ్చల్ తదితరులు కూడా మరో గ్రూపుగా ఉన్నారు. ఈ ముగ్గురి మధ్య విభేదాలున్నాయి. దీనికితోడు స్థానికులు, స్థానికేతుల వివాదం కొనసాగుతోంది. ఇక్కడికి వచ్చే వారందరూ స్థానికేతరులే ఉంటున్నారన్నా ముందు నుంచి అక్కడున్న నేతల్లో అసంతృప్తి ఉంది. ఇప్పుడు వచ్చిన సమన్వయకర్త కూడా ఇదే విధమని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నేతల మధ్య సయోధ్య కుదుర్చేందుకేనని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఈ సమన్వయం ఏ మేరకు కుదురుతుందా లేక మరింత పెరుగుతుందా అన్నది చూడాల్సి ఉంది. ఈ గ్రూపు విభేదాలు ప్రతిసారి పార్టీని దెబ్బతిస్తున్నాయి. అది తెలుగుదేశం పార్టీకి కలిసివస్తోంది. వచ్చే ఎన్నికల్లోనైనా నేతలంతా సమన్వయంగా ముందుకెళ తారా లేక యథావిధిగా కొనసాగుతాయన్నది చూడాల్సి ఉంది.

ప్రజా సంక్షేమమే వైసిపి అభిమతం

ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

ప్రజలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజా సంక్షేమమే వైసిపి అభిమతమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని సి.కొడిగేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తెలియ జేసిన ప్రధాన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబ సభ్యులకు బుక్‌లెట్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని ఆదరించి మరోమారు జగన్‌ను సిఎం చేసుకుంటేనే సంక్షేమ పథకాలన్నీ నేరుగా ఇంటి వద్దకే అందుతాయన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ కమిటీల సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయోత్సవ కార్యక్రమం

ప్రజాశక్తి -పెనుకొండ

చంద్రయన్-3 విజయవంతం కావడం పట్ల గురువారం పట్టణంలోని ఎపిజె అబ్దుల్ కలాం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దార్థ పాఠశాల విద్యార్థుల పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి, ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. అనంతరం బాణసంచా పేల్చి, స్కూల్ పిల్లలకు పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎస్. రావూఫ్, కె.శ్రీనివాసులు, హైకోర్టు న్యాయవాది హెచ్.శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి.రామాంజనేయులు, డివిఎంసి మెంబర్ ఎంఎన్ మూర్తి, కౌన్సిలర్ శేషాద్రి, వైఎపి వెంకటేశులు, తిమ్మాపురం నరసింహులు, సిపిఎం హరి, సయ్యద్ అహ్మద్, శెట్టిపల్లి సుధాకర్, పెనుకొండ రవి, రంగేపల్లి నరసింహమూర్తి, ఘనగిరి కరస్పాండెంట్ ఇలియాజ్, సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ లింగారెడ్డి, సిరికల్చర్ నాగార్జున, హుజురుల్లా, కార్పెంటర్ రియాజు, ఫయాజ్, కోనాపురం నారాయణస్వామి, సోమందేపల్లి సూరి, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో అబ్దుల్ కలాం విగ్రహం వద్ద సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

కడప జైలులో తెలుగు తమ్ముళ్లకు టిడిపి ప్రముఖుల పరామర్శ

ప్రజాశక్తి-మడకశిర /పెనుకొండ

కడప కేంద్ర కారాగారంలో ఉన్న 82 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను గురువారం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి పరామర్శించారు. పార్టీ అధినేత చంద్రబాబు పర్యటన సమయంలో అంగళ్లలో వైసిపి మూకల గొడవలకు సంబంధించి కేసులు నమోదే కావడంతో కడప సబ్ జైలులో రిమాండులో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలను వారు పరామర్శించారు. అలాగే ధైర్యంగా ఉండాలని పార్టీ, అధినేత చంద్రబాబు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, లక్ష్మిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అమీర్‌బాబు, హరిప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, నీళ్లపాల రాజగోపాల్, తదితరుల పాల్గొన్నారు.

కడప జైలులో ఉన్న వారిని పరామర్శించి బయటకు వస్తున్న బికె పార్థసారథి, గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర నాయకులు

ప్రజలకు టిడిపి పథకాలను వివరిస్తున్న నాయకులు

చంద్రాచర్లలో మహాశక్తి చైతన్యయాత్ర

ప్రజాశక్తి-కనగానపల్లి

మండల పరిధిలోని చంద్రాచర్ల గ్రామంలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వారు టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. పరిటాల సునీతను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీదేవి, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, రాములమ్మ, సుకన్య, మాధవి, అనిత, రత్నమ్మ, పెద్ద లక్ష్మీదేవి, రామాంజనమ్మ, చెన్నమ్మ, సావిత్రి, అస్మత్, వరలక్ష్మి, అక్కమ్మ, హేమ, తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎల సంఘం నాయకులకు ముందస్తు నోటీసులు

పెనుకొండ : విఆర్ఎల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడులను గురువారం పోలీసులు స్టేషన్‌కు పిలిపించి ముందస్తు నోటీసులు అందజేశారు. ఈ నెల 25వ తేదీ విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరు కాకూడదని పోలీసులు నోటీసులు అందజేశారని విఆర్ఎల సంఘం నాయకులు అంజనప్ప తెలిపారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

ప్రజాశక్తి-మడకశిర

లక్ష్మీనరసింహ నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున వారి కుటుంబ సభ్యులు నిర్మల సమకూర్చిన రూ. 45 వేల విలువ చేసే మైక్ సెట్‌లను వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి గురువారం పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాలకు హెచ్‌ఎం శకుంతల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగానే పాఠశాలకు నిర్మల వీటిని సమకూర్చారన్నారు. అలాగే పదో తరగతిలో పాఠశాల లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినికి రూ. 10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినికి రూ. 5వేలు అందజేస్తా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి యువనేత ఫణికుమార్, నితిన్‌సాయిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను ఆదుకోండి

ప్రజాశక్తి-హిందూపురం

టిడిపి కౌన్సిలర్లు, నాయకులకు సమస్యలు వివరిస్తున్న చిరు వ్యాపారులు

పట్టణంలోని పరగి బస్టాండ్‌ను నమ్ముకుని జీవనం చేస్తున్న చిరు వ్యాపారులను పాలకులు, మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని కౌన్సిల్ ప్రతిపక్ష నేత, టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి కౌన్సిలర్లు, నాయకులు పరగి బస్టాండ్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు వారి సమస్యలను నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతు బస్టాండ్ ఆవరణంలో సిండికేట్ ఫార్మా సొసైటికి చెందిన స్థలాన్ని హోల్‌సేల్ వ్యాపారులకు కేటాయిస్తామని కౌన్సిల్‌లో ఆమోదం తీసుకుని బస్టాండ్ ఆవరణంలో సైతం షెడ్ల నిర్మాణం చేయడం అన్యాయమన్నారు. బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు కనీస అవసరాలను సైతం పురపాలక సంఘం వారు ఏర్పాటు చేయకుండా ఇబ్బందిని కలిగిస్తున్నారని విమర్శించారు. ప్రయాణికుల సౌకర్యార్థం నీటి సౌకర్యం, మరుగు దొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ పార్లమెంట్ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పరిమళ, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు దుర్గా నవీన్, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రైతులకు ఉచితంగా విత్తనాలు, పనిముట్లు

ప్రజాశక్తి-పెనుకొండ

ఎస్సీ రైతులకు ఉచితంగా విత్తనాలు, పనిముట్లు పంపిణీ చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

సేంద్రియ పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు ప్రభుత్వం విత్తనాలతో పాటు సేంద్రియ వ్యవసాయానికి అవసరమగు ఉపకరణాలను వంద శాతం రాయితీ (ఉచితంగా)తో పంపిణీ చేస్తుందనిజిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, జిల్లా అగ్రి అడ్వైజరీ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సేంద్రియ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 110 మంది రైతులకు 12 రకాల విత్తనాలకు సంబంధించిన కిట్టు, కిచెన్ గార్డెన్ కూరగాయల కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం, సిఎం జగన్ రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. సేంద్రియ వ్యవసాయాన్ని పెంపొందించేందుకు ఎస్సీ రైతులకు విత్తనాలు, డ్రమ్ములు, లింగాకర్షక బుట్టలు, టార్పాలిన్, తదితర రూ. 10వేల విలువ చేసే వాటిని రైతులకు ఉచితంగా అందిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,772 మందికి పంపిణీ చేస్తున్నావని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎఎడి సాల్మన్‌రాజు, వ్యవసాయ శాఖ ఎడి స్వయంప్రభ, ఎన్ఎఫ్ ఎస్.సాకప్ప, ఎంపిడిఒ శివశంకరప్ప, జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపిపి గీతారామ్మోహన్ రెడ్డి, మండల అగ్రి ఛైర్మన్ కొండలరాయుడు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలోనే కాన్పులు చేయాలి

డిప్యూటీ డిఎంహెచ్ఒ మంజువాణి

ప్రజాశక్తి-మడకశిర

పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ మంజువాణి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సి)లో కాన్పులు జరిగేలా సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ మంజువాణి ఆదేశించారు. మండల పరిధిలోని కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఫార్మసీ, ల్యాబ్ రికార్డులు, ఒపి రిజిస్టర్లు, అటెండెన్స్‌ను తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో నెలకు రెండు, మూడు కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్టాఫ్ నర్సులను ఆదేశించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, అందరూ సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నరేష్‌కుమార్, ఎంపిహెచ్ఇఒ వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు, సిహెచ్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగు పట్టాల పంపిణీకి జాబితా సిద్ధం చేయాలి

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో 2023 నాటికి డి పట్టాలు సాగులో ఉన్న వారికి వారికి సంబంధించిన వారసులకు హక్కులు కల్పించాలని అందుకు సంబందించిన జాబితాను సిద్ధం చేయాలని తహశీల్దార్ నవీన్‌కుమార్ విఆర్ఒలను ఆదేశించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. 2023 నాటికి డి పట్టాలు పొంది సాగులో వున్న రైతులు వారి వారసులకు డి పట్టాలపై హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారుల ఆధార్ కార్డులు వారి వారసుల ఆధార్ కార్డులు సేకరించి ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ నరసింహులు, వీఆర్వోలు, సర్వేయర్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్‌లో డ్రిప్, స్ప్రింక్లర్ల నమోదు తప్పనిసరి

పుట్టపర్తి రూరల్ : రైతులు పంటలకు డ్రిప్, స్ప్రింక్లర్లు వినియోగించి ఉంటే వాటినిఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయాలని ఎపిఎంఐపి పిడి సుదర్శన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి హార్టికల్చర్, ఎపిఎంఐపి ద్వారా సబ్సిడీతో డ్రిప్ స్ప్రింక్లర్స్, సద్వినియోగం చేసుకున్నటువంటి రైతుల వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

ఇంటి పట్టాల కోసం ధర్నా

లేపాక్షి : మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామంలోని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు కంచిసముద్రం గ్రామస్తులతో కలిసి బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 90రోజుల లోపు ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ బాబుకి వినతి పత్రం అందచేశారు. స్పందించిన తహశీల్దార్ అర్హుల వివరాలు సేకరించి వెంటనే గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్నాలో శివప్ప, ప్రేమక్క, తదితరులు పాల్గొన్నారు

తహశీల్దార్ బాబుకి వినతి పత్రం అందజేస్తున్న పేదలు

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-మడకశిర

సోమగట్ట ఎస్సీ కాలనీకి చెందిన నర్సింహప్ప, నరసింహమూర్తి, దేవరాజు, తిప్పేస్వామి, ఆకాష్, దర్శన్, మైలారి రమేష్, రాజు, రవి, గణేష్‌తో పాటు దాదాపు 20 కుటుంబాలు గురువారం రొళ్ల మండల టిడిపి నాయకుల సమక్షంలో టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి పనులను చూసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామిపై నమ్మకంతో తాము వైసిపిని వీగా టిడిపిలో చేరామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఎం. రాయపురం గ్రామంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు ఇంటింటికీ తిరిగి టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎన్. దాసిరెడ్డి, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి జికె ఈరన్న, మల్లికార్జున, తెలుగు యువత తాలూకా అధ్యక్షుడు బాలకృష్ణ, కోఆర్డినేటర్ రామకృష్ణ, రామచంద్ర, భరత్, కిష్టప్ప, సిద్ధగంగప్ప, నాగరాజు, కాంత రాజు, ఉగ్రగౌడ, లక్ష్మీపతి, ముడిపేగౌడ్, తిప్పేస్వామి, శివకుమార్, రామన్న, పాండురంగప్ప, హనుమంతరాయ, రామకృష్ణ, నారాయణప్ప, నగేష్, గంగాధర, శాంతరాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం

చిలమత్తూరులో జరిగిన నిరసనలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు రమేష్

ఓబులదేవరచెరువు, పరిగి మండలాల్లో నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి చిలమత్తూరు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామనిపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ హెచ్చరించారు. గత 20 సంవత్సరాలుగా పారిశుధ్య పనులు చేస్తూ ప్రజా సేవకే అంకితం అయిన కార్మికులను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన 3 రోజుల సమ్మెలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, లక్ష్మి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్మికులు గౌస్ లాజం, రామాంజినేయులు, చలపతి, రఫీక్ ఆదినారాయణప్ప, నాగప్ప, యామరెడ్డి, ఆదినారాయణ, నరసింహప్ప ఆదిలక్ష్మమ్మ, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న , సిఐటియు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు తమ సమస్యలపై స్థానిక ఎంపిడిఒ విజయలక్ష్మికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో గురువారం నుంచి మూడు రోజుల పాటు ఆందోళన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు తీర్పును జిల్లాలో అమలు చేయాలని రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధమని సిఐటియు నాయకులు రమణ , కుల్లాయప్ప శ్రీరాములు హెచ్చరించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో వరలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ. 21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు రామాంజి, గంగాద్రి, గంగులప్ప, అంజమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

తనకల్లు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఏపీ గ్రామపంచాయతీ ఉద్యోగులు,కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గురువారం నుంచి 25వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయాలయం వద్ద ధర్నాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో పూల నరసింహులుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న, పంచాయతీ కార్మికులు రమణప్ప, అంజి, శివన్న, శాంతప్ప, శ్రీనివాసులు, గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులతో కలిసి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా బీరలింగేశ్వర ఆలయం వద్ద సమావేశం నిర్వహించి కార్మిక సమస్యలపై చర్చించారు. సమ్మెలో భాగంగా విధులను బహిష్కరించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని, పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, హిందూపురం రాము, కెవిపిఎస్ రమణ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సర్వే

ముదిగుబ్బ : మండలంలోని దొరిగల్లు గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ క్లినిక్ సిహెచ్ఒ భారతి, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు ,హెల్త్ సెక్రటరీ చక్రి , ఆశా కార్యకర్తలు, పంచాయతీ సెక్రెటరీ పోలమ్మ, ఇంజనీర్ అసిస్టెంట్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

ఓబులు దేవర చెరువు : మండల కేంద్రంలో గురువారం మహిళా శక్తి ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ, మినీ మేనిఫెస్టో కరపత్రాలను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, హిందూపురం రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, మండోజి ఆరిఫ్ ఖాన్ ,ప్రభాకర్ రెడ్డి, పొగాకు షబ్బీర్, అంజినప్ప, పీట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

తలుపుల : మండల పరిధిలోని బురుజపల్లిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప గురువారం తనిఖీ చేశారు. పిల్లల హాజరు పట్టిక రికార్డులు పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందజేయాలని సూచించారు.

ఇంటింటి ఓటర్ల సర్వే పూర్తి

పుట్టపర్తి రూరల్ : నెల రోజుల పాటు బూత్ స్థాయి అధికారుల చేత నిర్వహించిన ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన సర్వే పూర్తి అయిందని ఆర్డీవో భాగ్యరేఖ తెలిపారు. ఈ సందర్భంగా వారంతపు సమావేశాన్ని గురువారం రాజకీయ పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులతో స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల రెవెన్యూ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటర్లుగా తమపేరు నమోదు చేసుకోవాలని కోరారు.

'కెనరాజ్యోతి' స్కాలర్‌షిప్ అందజేత

కదిరి టౌన్ : రూరల్ మండలం కదిరి బ్రాహ్మణపల్లి వెనుకబడిన ప్రాంతానికి చెందిన బీసీ, ఎస్టీ, ఎస్సీ. బాలికల విద్యను ప్రోత్సహించడానికి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు.ఈసందర్భంగా కెనరా బ్యాంకు కదిరి శాఖ మేనేజర్ మధుసూదన రావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు కెనరా జ్యోతి పథకం వర్తించే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్ బాబు, ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి , కిష్టప్ప, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన 'సామకోటి'

పుట్టపర్తి రూరల్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పుట్టపర్తి టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ గురువారం కలిశారు. ఈ మేరకు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి, సంక్షేమం, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం టీడీపీ వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో రాబోయే 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేస్తున్నటువంటి కార్యక్రమాలను చంద్రబాబుకు వివరించారు.

In the court of the IInd Addl.Junior Civil Judge : Ananthapuramu
O.S.No: 879/2022

Between:
Canara Bank (Rep by its authorised officer, Manager and authorised officer Canara Bank Gondireddy palli Branch Rapthadu Mandal) ...plaintiff

And

J.Prasanna Kumar ...Defendant

Notice to Defendant.

To
J.Prasanna Kumar S/o J.Muthyalappa, D.No:22-364, Yadava Street, Dharmavaram, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 10/10/2023వ తేది ఉదయం 10:30 గం।।లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
చిలమకూరి శ్రీనివాసులు,
వాదిపరం వకీలు, అనంతపురం సెల్:9490122008

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి కదిరి టౌన్

కదిరి పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్లీనరీ సమావేశాలు శుక్ర, శనివారాల్లో రెండురోజుల పాటు నిర్వహించనున్నారు. ప్లీనరీ సమావేశంలో భాగంగా గురువారం బాలుర కళాశాల గ్రౌండ్ నుండి అంబేద్కర్ కూడలి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేసేందుకు మూడు నాలుగు ఐదు తరగతులను ప్రభుత్వం విలీనం చేసిందని అన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. జగనన్న విద్యా దీవెన, వసతి

కదిరిలో విద్యార్థుల భారీ ప్రదర్శన

దీవెన అర్హత కలిగిన విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అందించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పాలని కదిరి పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగర్జున, బాబావలి, బాబ్జాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ కుమార్, జిలాన్ భాష, అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిఎంహెచ్ఒ ఎస్‌వి. కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని కేశపురం గ్రామంలో 104 నుండి అందించే వైద్య సేవలను మరియు ఫ్యామిలీ డాక్టర్ సేవలను ఆయన తనిఖీ చేశారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యత వహించవద్దని సూచించారు. ఇంటింటికి వెళ్లి వారి హెల్త్ డీటెయిల్స్ తీసుకొని వారికి కావలసిన మందులు అందజేయాలన్నారు. ప్రతి ఒక్క సచివాలయానికి ఒక ఎఎన్ఎం, ఒక సిహెచ్ఒ, (మేల్)హెల్త్ అసిస్టెంట్ అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రతినెల ఒక సచివాలయానికి రెండుసార్లు 104 ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా పి హెచ్ సి డాక్టర్ వస్తుంటారని చెప్పారు. ప్రజలకు ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఇక్కడికి వచ్చి సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మవాణి, సిహెచ్ఒ అనూష, ఎఎన్ఎం సుగుణమ్మ, 104 డిఇఒ సందీప్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం కఠినంగా అమలు చేస్తాం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం పురపాలక సంఘ వ్యాప్తంగా సచివాలయ శానిటేషన్, ఇన్వీరాల్‌మెంట్ సెక్రెటరీలు టీములుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. పలు దుకాణాల్లో 1.20టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వాదీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కవర్లను మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతు గతంలో వారంలో మూడు రోజులు ప్లాస్టిక్‌పై దాడులు నిర్వహించి, పెద్ద ఎత్తున జరిమానాలు విధించామన్నారు. ఇక నుంచి ప్రతి రోజు దాడులు నిర్వహిస్తామన్నారు. ఒక సారి పట్టుబడిన వారు రెండో సారి పట్టుబడితే వారికి పెద్ద ఎత్తున జరిమానాలు విధించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

ప్రతిభా విద్యార్థులతో ఆయా కళాశాలల ప్రతినిధులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఇటీవల ఎస్కే యూనివర్సిటీ మూడవ సంవత్సరం బిఎస్సి ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సత్యకృపా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభను కనపరచారని కళాశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వడం పట్ల తాము సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఎస్. పర్వీన్ భాను 95, ప్రమీదా 91, ఎస్. పవిత్ర 89, జి. సింధు తులాని 88, ఎం. అఖిల 88, వెంకట విజయలక్ష్మి 88 శాతం మార్కులు సాధించారన్నారు. ప్రతిభా విద్యార్థులకుకరెస్పాండెంట్ పెద్దిరెడ్డి తో పాటు ప్రిన్సిపల్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రకటించిన 5వ సెమిస్టర్ బీఎస్సీ ఫలితాలలో స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచి ఆయన అభినందించారు. హేమలత 97 శాతం మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిందని తెలిపారు. అలాగే మొక్షిని 94, మాధవి 91, షబానా 90, దుర్గేశ్ 89, నీహ ఫీర్దోజ్,చాందిని 87, నవ్యశ్రీ 86, స్వరూప 85, మునీరబి, రిజ్వాన 83, మనోహర్, లక్ష్మీనరసింహ 81, మనోజ్ కుమార్ 80 శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో కరిముల్లా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్ వైపు ప్రపంచ దేశాల చూపు...

చంద్రయాన్ -3 విజయవంతంపై సంబరాలు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ప్రపంచ దేశాలలో భారతదేశం విశిష్టఖ్యాతిని సంపాదించిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరాం అన్నారు. చంద్రయాన్- 3 విజయవంతంపై గురువారం టీడీపీ స్థానిక కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం కావడం దేశానికి గర్వకారణమన్నారు. అపజయాలకు కుంగిపోకుండా మరోమారు చంద్రయాన్ ప్రయోగం చేసి విజయం సాధించడంతో దేశపౌరులుగా గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయకుమార్, కమతం కాటమయ్య, నాయకులు నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, చింతలపల్లి మహేశ్ చౌదరి, పురుషోత్తంగౌడ్, అంబటిసనత్, రమణ, లక్ష్మీనారాయణ, కరెంటు ఆది, కేశగాళ్లశీన, కేతినేని రాజ, చెలిమిశివరాం తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యానికేతన్‌లో... చంద్రయాన్-3 విజయవంతం కావడంతో పట్టణంలో పలువురు సంబరాలు జరుపుకున్నారు. కాకతీయ విద్యానికేతన్లో విద్యార్థులు ఇస్రో కంగ్రాట్స్ ఆకారంలో వినూత్నంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ మేడాపురం రామిరెడ్డి, కరస్పాండెంట్ శెట్టిపి నిర్మల జయచంద్రారెడ్డి. డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా చంద్రయాన్-3 విజయవంతంపై ప్రభుత్వ



ధర్మవరంలో కేక్ కట్‌చేస్తున్న టిడిపి నాయకులు

బాలికలజూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండివేణుగోపాల్, ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : చంద్రయాన్ - 3 విజయవంతం కావటంతో స్థానికశ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా 170 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాధాకృష్ణ, ప్రిన్సిపల్ నవీన్ కుమార్ రెడ్డి, ఏవో కేశవరెడ్డి, డీన్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : చంద్రయాన్ -3



హిందూపురంలో ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, సిఐ

ప్రయోగం విజయవంతం ప్రతి భారతీయుడికి గర్వకారణమని మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అన్నారు. చంద్రయాన్-3 విజయవంతంపై గురువారం శ్రీచైతన్య పాఠశాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఇస్రో శాస్త్రవేత్తల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఈరన్న, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఎఒ ప్రభాకర్‌రెడ్డి, డీన్ నాగరాజు, పిఇటి మూర్తి,ఉపాధ్యాయులు అంజినేయులు, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నారాయణ పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రమేష్ బాబు, ప్రిన్సిపల్ శివ కుమార్ రాజు, ఎఒ మత్యాలన్న, అకాడమిక్ డీన్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం మత్తులో యువకుడు మృతి

గోరంట్ల రూరల్ : అతిగా మద్యం తాగి యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని కరావులపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కుమారుడు భానుచంద్ర(29) కరావులపల్లి తండా వద్ద గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి మద్యం తాగాడు. మద్యం మత్తులోనే కరావులపల్లి తండాకు వెళ్లగా అక్కడ పీర్ల చావిడి వద్ద ఉన్నఫళంగా మృతి చెందాడు. తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

పోలీస్ స్టేషన్ ముందు ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

గోరంట్ల : పట్టణంలోని రామశంకరయ్య కాలనీకి చెందిన ఈశ్వరయ్య కుమారుడు సురేష్ గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు సురేష్ తెలిపిన వివరాల మేరకు.. నార్సింపల్లి మాజీ సర్పంచి శివారెడ్డికి చెందిన రొద్దం వద్ద ఉన్న క్వారీలో సురేష్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సురేష్‌కు శివారెడ్డి దాదాపు రూ. లక్ష ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు అడిగినా ఫలితం లేకపోయింది. దీంతో సురేష్ తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్యానికి పాల్పడుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీసులకు కనీసం విషయం తెలుపకుండా స్టేషన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినందుకు సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గాండ్లపెంట : మండల కేంద్రంలో ఉన్న వాటర్ ప్లాంట్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వద్దిరెడ్డిపల్లికి చెందిన భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి వాటర్ ప్లాంట్ నుంచి నీళ్లు తేవడానికి వెళ్లి వస్తుండటంతో గాండ్లపెంట నుంచి ద్విచక్రవాహనంలో కదిరికి వెళుతున్న తనకల్లు మండల పరిధిలోని రాసి నేపల్లికి చెందిన అమర్నాథ్ ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో భాస్కర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యానికి బెంగళూరుకు రెఫర్ చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం ముత్యాల చెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. కదిరి రూరల్ అప్‌గ్రేడ్ సిఐ సూర్యనారాయణ మాట్లాడుతూ మృతుని వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విఆర్‌ఎల అరెస్టు

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని వీఆర్ఏలు చలో విజయవాడ జగనన్నకు చెబుదాం కార్యక్రమంకు బయలుదేరుతుండగా కదిరి రైల్వే స్టేషన్‌లో వారిని పోలీసులు అరెస్టు చేశారు. వీఆర్ఏల టైం స్కేలు పర్మనెంట్ చేయాలని న్యాయమైన కోరికలను వెళుతుండగా అడ్డగించి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు శ్రీనివాసులు, ఓబులపతి, ప్రసాద్, సుధాకర్, బాలస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

పుట్టపర్తి రూరల్: తమిళనాడు రాష్ట్రానికి చెందిన సత్య సాయి భక్తుడు పద్మనాభం (72) మృతిచెందగా ఆయనకు పుట్టపర్తికి చెందిన యువకులు అంతక్రియలు నిర్వహించారు. పద్మనాభం కొన్ని సంవత్సరాల నుంచి సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి వచ్చి పట్టణంలోగోకులం లో నివాసముంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతిచెందాడు. అంత్యక్రియలు నిర్వహించడానికి ఆయన బంధువులు అందుబాటులో లేని కారణంగా గోకులం వాసి అడ్వకేట్ సాయి ఖిద్మత్ ఎ ఖల్క చా రిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా వెంటనే వారు స్పందించారు. సభ్యులు షామీర్ , అలీ, షాకీర్, చాంద్, సాయి, మాతంగి అమృత వాటర్ మారుతి వైకుంఠ రథం లో మృతదేహాన్ని తీసుకుపోయి వారి సంప్రదాయం ప్రకారం కర్నాటక నాగేపల్లి విద్యుత్ దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఉపాధ్యాయులపై కేసులు ఎత్తేయాలి

ధర్మవరం టౌన్ : ఉపాధ్యాయులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని ప్యాప్టో నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం డీఎస్పీ శ్రీనివాసులుకు విన్నవించారు. ఈ మేరకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బీకే ముత్యాలప్ప తదితరులు డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీంద్రారెడ్డి, లక్ష్మయ్య, రామాంజనేయులు, శంకర్ నారాయణ, శ్రీనివాసులు, జగదీశ్, రాంప్రసాద్, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష పేపర్లను ఉర్దూలో ముద్రించాలి : డిటిఎఫ్

ఓబుళదేవరచెరువు: ఎపిపిఎస్‌సి ద్వారా నిర్వహించే అన్ని పోటీ పరీక్షలను సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఉర్దూభాషలో కూడా ముద్రించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్ లాజమ్, సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉర్దూ విద్యార్థుల భవిష్యత్తు దష్ట్యా ఉర్దూ భాష రెండవ అధికారిక భాషగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా వేల మంది విద్యార్థులు ఉర్దూ మీడియం లో గ్యాడ్యుయేట్ పూర్తి చేస్తున్నారన్నారు. ఉర్దూ విద్యార్థులకు ఉద్యోగాల అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో గ్రూపు పరీక్షలు, ఎస్ఐ, కానిస్టేబుల్ ఏపీ గ్రామ సచివాలయ పోస్టులను కూడా ఉర్దూ భాషలో ముద్రించి పరీక్షలను నిర్వహించాలని కోరారు.

భూముల జాబితా సిద్ధం చేయండి

కొత్తచెరువు : అసైన్మెంట్ భూములను రిజిస్ట్రేషన్ భూములుగా మార్చడానికి ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసినందున మండల వ్యాప్తంగా ఉన్న భూముల జాబితాను సిద్ధం చేయాలని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ రెవెన్యూ అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక తహశీల్దార్‌కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 ఏళ్ల పూర్తి అయిన అసైన్మెంట్ భూములను 10 సంవత్సరాలు పూర్తి అయిన ఇంటి స్థలాలను గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం పోలింగ్ కోడపగానిపల్లె, కేశాపురం, నారేపల్లి, మైల సముద్రం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, డిటి స్వాతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమిష్టిగా పని చేద్దాం...

బత్తలపల్లి : ఏరంగంలోనైనా అందరూ సమిష్టిగా పని చేస్తే గొప్ప విజయాలు సొంతమవుతాయని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో బాగా పని చేసిన సచివాలయ ఉద్యోగులకు ఆవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీడీవో సాజన్యకుమారి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ బగ్గిరి త్రివేణి. వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంఇఒ సుధాకర్ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో బత్తలపల్లి మండలం జిల్లాలో ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. ఇది మరింత మెరుగుపర్చుకొని మొదటి స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు మెమెంటోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీదేవి, మల్లిఖార్జునతో పాటు మండలంలోని సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్‌ను కలిసిన 'కోటి'

బత్తలపల్లి : టీటీడీ పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తిరుపతి పట్టణంలోని టీటీడీ పాలకమండలి ఛైర్మన్ స్వగృహంలో కురుబ సంఘం నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీ ఛైర్మన్‌తో మాట్లాడుతూ అలిపిరి కూడలి మందు గాని, కపిలతీర్థం కూడలి యందుగాని శ్రీభక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. తిరుపతిలో కనకదాస భవనం ఏర్పాటు కొరకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కురుబ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పటంలో

పుట్టపర్తి

చిన్న గ్రామంగా ఉన్న పుట్టపర్తి నేడు ప్రపంచపటంలో గుర్తింపు పొందింది. అంచెలంచెలుగా ఎదిగా పర్యాటక కేంద్రంగా ప్రత్యేకను చాటుకుంది. ఇటీవల జిల్లా కేంద్రంగా మారిన పుట్టపర్తి మరింత గుర్తింపును పొందింది.

వార్తలు లోపలి పేజీల్లో..

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ప్రత్యేక అనుబంధం
పుట్టపర్తి

శ్రీ సత్యసాయి జిల్లా



8 పేజీలు ఆగస్టు-2023



శ్రీ సత్యసాయిబాబా

నందమూరి తారకరామారావు



నారా చంద్రబాబు నాయుడు
మాజీ ముఖ్యమంత్రి

నారా లోకేష్
మాజీ మంత్రి

నందమూరి బాలకృష్ణ
ఎమ్మెల్యే, హిందూపురం

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

దినదినాభివృద్ధి చెందుతూ
ప్రజల మన్ననలను చూరగొంటూ,
ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తున్న ప్రజాశక్తి
దినపత్రికకు 43వ వార్షికోత్సవం
శుభాకాంక్షలు తెలుపుకుంటూ,
ప్రతిక మరింత అభివృద్ధి
చెందాలని ఆకాంక్షిస్తూ, యాజమాన్యనికి,
సిబ్బందికి అభినందలు తెలుపుతూ...

డాక్టరు పల్లె రఘునాథ రెడ్డి
మాజీ మంత్రి వర్యులు మరియు
టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జీ, పుట్టపర్తి.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవశుభాకాంక్షలు...



ప్రతి అక్షరం ప్రజాల పక్షం వహిస్తూ.. నిజాలను నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు

- పౌష్టికాహారంతోనే ఆరోగ్యం
- గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..

ఆగస్టు 15న రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం గారు, జిల్లా కలెక్టర్ ఆరుణ్ బాబు చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖాధికారిణి లక్ష్మికుమారి

ప్రజాశక్తి కి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారికి, మాజీ మంత్రి నారాలోకేష్ గారికి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి గారికి, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్.జె. రత్నాకర్ రాజు గారికి, పుట్టపర్తి నియోజకవర్గం టి.డి.పి. నాయకులకు, కార్యకర్తలకు, కురుబ సోదరులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామకోటి ఆదినారాయణ జిల్లా టి.డి.పి. కార్యదర్శి
పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా. సెల్ : 9848448734

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 78 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 78 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫొటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహ నరంగా హత్యానం తరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయ మనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుంచి విజయవాడకు మారింది. విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

పేదల ఆధునిక ఆలయం

రూపాయి ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యం
విశేష సేవలు అందిస్తున్న
సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రూపాయి ఖర్చు లేకుండా అత్యంత ఖరీదైన వైద్యం అందిస్తూ పేదల దేవాలయంగా శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెలుగొందుతోంది. రోగి ఆసుపత్రిలో చేరినప్పటిన ఉంచి అన్ని మందులు, భోజనం, అల్పాహారంతో సహా ఆసుపత్రి సిబ్బందే సమకూర్చుతారు. అవసరమైన శాస్త్ర చికిత్సలు చేస్తారు. ఎంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆనందంగా బయటకు వెళ్తారు. అలాంటి బృహత్తర సేవలను ఇక్కడి వైద్యులు, నర్సులు అందిస్తూ ఉంటారు. అంకితభావం, నిస్వార్థంతో అందిస్తున్న వారి సేవలను పలువురు పలువురు అభినందిస్తున్నారు. సత్య సాయిబాబా తన మాతృమూర్తి ఈశ్వరమ్మ కోరిక మేరకు 1992లో 150 ఎకరాల్లో పుట్టపర్తికి నాలుగు కిలోమీటర్ల దూరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారు. సుమారు రూ.350 కోట్లతో నిర్మించిన ఈ ఆసుపత్రిని అప్పటి ప్రధాని వాజ్‌పేయి పునాది వేయగా, మరో ప్రధాని పీవీ నరసింహారావు 1992లో ప్రారంభోత్సవం చేశారు. ప్రధానంగా గుండె, కన్ను, ఆర్థోపెడిక్, ఆస్ట్రాలజీ, విభాగాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. వీటిలో ఎంతోమందికి గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయి. కొన్ని వేలమందికి కంటి ఆపరేషన్లు చేసి కంటిచూపును ప్రసాదించారు. ప్రమాదాలు జరిగి ఎముకలు విరిగిన వారికి శాస్త్ర చికిత్సలు అందిస్తున్నారు. కిడ్నీల్లో రాళ్ల చేరుకున్న వారికి ఆధునిక పరికరాల ద్వారా కరిగించేస్తున్నారు. పలువురికి ప్లాస్టిక్ సర్జరీ చేశారు. గ్యాస్ ఫార్మా మేషన్ అయిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 4,19,380 వివిధ కేసులను పరిష్కరించారు. వివిధ ఆపరేషన్లు 2,77,156 నిర్వహించారు. సత్యసాయి ఈ ఆసుపత్రి నిర్మించక మునుపే కర్ణాటక రాష్ట్రం రాజధాని బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో కూడా ఇలాంటి ఆసుపత్రినే నిర్మించారు. ఈ ఆసుపత్రులు దేశంలోని అత్యున్నత ఆధునిక వైద్యశాలలుగా పేరు పొందాయి. వీటిని సత్యసాయి ట్రస్టు నిర్వహిస్తోంది. సత్యసాయి భౌతికంగా లేకపోయినప్పటికీ ట్రస్టు తన సేవలను కొనసాగిస్తోంది. ఇలాంటి ఆసుపత్రి ఇక్కడ వెలసినందున ఈ ప్రాంతాన్ని ప్రశాంతి గ్రామ్‌గా పేరు వచ్చింది. మన రాష్ట్రం నుంచే గాక తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, బీహార్, బెంగాల్, తదితర ప్రాంతాల నుంచి ఎందరో రోగులు ఇక్కడకు వస్తుంటారు. దీంతో ఈ ప్రాంతంలో లాడ్జిలు వెలిశాయి. లాడ్జిల్లో కూడా అతి తక్కువకే రూములు దొరుకుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోగులు వెంట వచ్చే అటెండర్లకు ఆసుపత్రి ఎదురుగానే సాయి ఆశ్రమం ద్వారా ఉచిత భోజనం ఏర్పాట్లు భక్తులు నిర్వహిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి అనుకూలంగా ఆసుపత్రికి రెండు కిలోమీటర్ల దూరంలోనే ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్ ఉంది. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి పోయేవారికి మార్గం మరింత సులువైంది. బస్సు సౌకర్యం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి సులభపరితమైంది. ఏది ఏమైనా కార్పొరేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం అందుకోలేని పేదలకు ఈ ఆసుపత్రి సేవలు ఉచితంగా అందించడం గొప్ప విషయంగా భావిస్తారు. ఇక్కడ సేవాదళ్ సభ్యులు ఎలాంటి వేతనాలు లేకుండా స్వచ్ఛందంగా విధులు నిర్వహిస్తుండటం విశేషం.

30న జగనన్న కాలనీలు ప్రారంభం

అమరావతి నుంచి ప్రారంభించనున్న సిఎం జగన్
గృహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళిరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా ఈనెల 30న వైఎస్ఆర్ జగనన్న కాలనీలను ప్రారంభించనున్నట్లు గృహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ అదేరోజు ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీని సిఎం జగన్ అమరావతి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐదు లక్షల ఇళ్లు నిర్మించాలన్నది లక్ష్యం కాగా దాదాపు ఈ లక్ష్యం చేరుకోనున్నట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు నిర్మించాలన్నదే ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా ఈనెల 30న శ్రీసత్యసాయి జిల్లాలో గోరంట్ల మండలం మల్లపల్లి వద్ద నిర్మించిన జగనన్న కాలనీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆ కాలనీలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని ఇప్పటికే కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ గృహాలను ముఖ్యమంత్రి అమరావతి నుంచి ప్రారంభించనున్నారు. ఆ తర్వాత ఆయా జిల్లాల్లో అధికారికంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో 15451 గృహాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 64,029 ఇల్లు నిర్మించాలన్నది లక్ష్యం కాగా ఈనెల 30 నాటికి 15451 గృహాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మిగిలినవి బిపిఎల్ కింద 21,339 గృహాలు, బేస్మెంట్ కింద 16,857 గృహాలు, రూఫ్ లెవెల్ కింద 4,539 గృహాలు, మూత వేసినవి 1624 గృహాలు, పూర్తయినవి 14,411 గృహాలు ఉన్నట్లు తెలిపారు. అసలు మొదలే పెట్టిన గృహాలు 4,859 ఉన్నాయన్నారు. మిగిలినవి ఈ ఏడాది డిసెంబర్‌కు పూర్తి చేయాలన్నది లక్షమన్నారు. డిసెంబర్ ఆఖరుకు పూర్తి చేసే విధంగా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో 1,020 ఆలయాలు

10,750 ఎకరాల మాన్యం భూములు
జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో 1090 దేవాలయాలు ఉన్నాయని జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఆయా ఆలయాల ఆధీనంలో 10,750 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. ఆయా ఆలయాలకు ధర్మకర్తలుగా ఉన్న వారి ఆధీనంలో 4,776 ఎకరాలు ఉండగా 440 ఎకరాలు లీజుకు ఇచ్చినట్లు దేవాదాయ అధికారుల లెక్కల్లో ఉందన్నారు. మిగిలిన సుమారు 3,781 ఎకరాలు ఆయా ఆలయాల కింద ఉందన్నారు. జిల్లాలో ఏడాదికి రూ.5 లక్షల పైబడి ఆదాయం వచ్చే ఆలయాలు 16 ఉన్నాయన్నారు.కదిరి లక్ష్మీనరసింహస్వామి, హేమావతిలో సిద్ధేశ్వరస్వామి, ధర్మవరం పాండురంగస్వామి, హిందూపురం పద్మనాభ స్వామి, లేపాక్షి పురాతనమైన వీరభద్ర ఆలయం, పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి, కదిరి సమీపంలో ఎర్రదొడ్డి గంగమ్మ, నసనకోట ముత్యాలమ్మ ఆలయాల్లో సుమారు రూ.5 నుంచి రూ.10 లక్షల పైబడి ఆదాయం ఉందన్నారు. ఆయా ఆలయాలకు ముగ్గురు ఈవోలు, 209 మంది అర్చకులు ఉన్నట్లు వివరించారు. వీరిలో అర్చుకులకు ప్రతినెలా 5వేల గౌరవ వేతనం పొందుతున్నట్లు తెలిపారు. లేపాక్షి, కదిరి సమీపంలోని తిమ్మమ్మ మర్రిమాను, కటారుపల్లి వేమన ఆలయం, పెనుకొండ దగ్గర కుంభకర్ణ తదితర ప్రదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందాయన్నారు. పుట్టపర్తి మండలం నిడిమామిడిలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయం కరిబసవ స్వామి మఠం ఆధీనంలో ఉందన్నారు. ఆ మఠాదీసులు కర్ణాటకలో ఉన్నందున ఈ దేవాలయ భూములు కొన్ని వందల ఎకరాలు పరాధీనంలో ఉన్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఆయా ఆలయాల్లో ధూపదీప నైవేద్యంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ఆలయాల అర్చలకు గౌరవ వేతనాలు ఇస్తున్నామన్నారు. ఆయా ఆలయాల్లో చేస్తున్న సేవలను కొనసాగిస్తామన్నారు.

అభివృద్ధికి ఆమడదూరంలో బుక్కపట్నం చెరువు

బుక్కపట్నం చెరువు

నీటిమూటలుగానే పర్యాటక కేంద్రం హామీ
పట్టించుకోని ప్రభుత్వం
అభివృద్ధి చేయాలని జిల్లావాసుల డిమాండ్

ప్రజాశక్తి-బుక్కపట్నం

17వ సంవత్సరం శతాబ్ధం విజయనగర సామ్రాజ్య కాలంలో నిర్మించిన బుక్కపట్నం చెరువు రాయలసీమలోనే అతిపెద్ద చెరువుగా, రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చెరువుగా గుర్తింపు పొందింది. ఈ చెరువు నిండితే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 8000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. అలాంటి చెరువు నేడు అభివృద్ధికి నోచుకోలేదు. రాయలకాలంలో వర్షాధారం వల్ల చెరువు నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్నివేల మందికి జీవనోపాధి లభించేది. రానురాను చెరువు నిండక రైతుల ఇబ్బందులు పడుతూ వచ్చారు. దీనికితోడు చిత్రావతి నదిపై కర్ణాటక రాష్ట్రంలో పరగోడు జలాశయం నిర్మించడంతో వరద ఉధృతి తగ్గి చెరువుకు నీటిరాక భారీగానే తగ్గింది. కేవలం భారీ వర్షాలు కురిస్తేనే చెరువు నిండుతోంది. ఈక్రమంలో 2013వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మండల పర్యటన రావడంతో చెరువులో ఏపుగా పెరిగిన ముళ్లపొదలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. దీనికితోడు 2014లో హంద్రీనీవా జలాలతో చెరువు నింపి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా చెరువును సుందరీకరణ చేయడంతోపాటు రిజర్వాయర్‌గా మార్చి బోటింగ్‌తోపాటు చెరువుకట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తానని హామీ ఇచ్చారు. దీంతో పర్యాటకశాఖ అధికారులు సైతం పర్యాటక కేంద్రంగా మార్చాలని నివేదికలు తయారు చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో హామీ నెరవేరలేదు. ఇకపోతే హంద్రీనీవా కాలువ ద్వారా చెరువు నిండుతున్నప్పటికీ అనుకున్న మేర సాగు కావడం లేదు. దీనికి గిట్టుబాటు ధరలు లేకపోవడమే కారణమని రైతులు అంటున్నారు. ప్రస్తుతం కేవలం 4వేల ఎకరాలు మాత్రమే చెరువు కింద సాగవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విభజన జరిగి పుట్టపర్తి జిల్లాకేంద్రానికి కూతవేట దూరంలో ఉన్న చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చాలని జిల్లావాసులు కోరుతున్నారు.

జల హారతిస్తున్న
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు
(పాతచిత్రం)

జిల్లాగా కొత్త శకం ఆరంభం

పుట్టపర్తి... ఈపేరు చెప్పగానే ఎదుటి వారికి గుర్తుకు వచ్చే ప్రాంతం. అంతలా పుట్టపర్తికి ఖ్యాతి లభించింది. సత్యసాయిబాబా రాకతో పుట్టపర్తి రూపమే మారిపోయిందని చెప్పాలి. ప్రపంచ దృష్టి సత్యసాయిబాబా మీద పడడంతో పుట్టపర్తి అనతికాలంలో పర్యటక కేంద్రంగా మారింది. సత్యసాయిట్రస్టు, ప్రభుత్వాలు సంయుక్తంగా పుట్టపర్తి అభివృద్ధిపై దృష్టి సారించడంతో అంచెలంచెలుగా దీని రూపం మారుతూ వచ్చింది. కుగ్రామంగా ప్రారంభం అయిన దీని చరిత్ర ప్రస్తుతం జిల్లా కేంద్రం స్థాయికి ఎదిగింది. గ్రామం, పంచాయతీగా... పంచాయతీ, మండల కేంద్రంగా... మండల కేంద్రం, నియోజకవర్గ కేంద్రంగా... నియోజకవర్గ కేంద్రం, మున్సిపాల్టీగా... మున్సిపాల్టీ జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందింది. నాలుగు దశాబ్ధాల కాలంలో ఎన్నో మార్పులు.. ఎన్నెన్నో కొత్త రూపాలను సంతరించుకుంది.

ప్రజాశక్తి-
పుట్టపర్తి అర్బన్

సత్యసాయి జిల్లా ఆవిష్కృతమైనప్పటి నుంచి వడివడిగా అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయి. 2009 వరకు కేవలం పుట్టపర్తి మండల కేంద్రంగానే ఉండేది. పుట్టపర్తికి తొలుత గొల్ల పాళ్యం... ఆ తరువాత వాల్మీకిపురం అనే పేరు ఉండేదని అక్కడి స్థానికులు చెబుతుంటారు. సత్యసాయిబాబా వచ్చిన తరువాత పుట్టపర్తిగా రూపాంతరం చెంది ప్రపంచదేశాలను ఆకర్షించేలా తయారైంది. కనీసం బస్టాండు కూడా లేని ఆ ప్రాంతంలో ఏకంగా ఎయిర్‌పోర్టు వచ్చింది. రోడ్డు మార్గం కూడా లేని ఊరికి రైళ్లు వచ్చాయి. హిందూపురం పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో పుట్టపర్తి ప్రధాన మైనదని ప్రభుత్వం గుర్తించింది. అందుకే జిల్లాల పునర్విభజనలో పుట్టపర్తికి ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం దీనిని జిల్లా కేంద్రంగా గుర్తించింది. అంతర్జాతీయ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పుట్టపర్తిని శ్రీ సత్యసాయి జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా మార్చి 4వ తేదీ నుంచి సత్యసాయి జిల్లా పాలన ప్రారంభం కానుంది. సత్యసాయి జిల్లా పరిధిలోకి పుట్టపర్తి, కదిరి, హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం నియోజకవర్గాలతో పాటు, రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలు రానున్నాయి. సత్యసాయి జిల్లా విస్తీర్ణం 9వేలకు పైగా చదరపు కిలోమీటర్లుగా ఉండనుంది. సత్యసాయి బాబా ఉన్న ప్రాంతం కావడంతో పాటు పర్యాటక కేంద్రం, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో ప్రభుత్వం పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించింది.

పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్

ఎయిర్‌పోర్టు... రైల్వే స్టేషన్..

50 ఏళ్ల క్రితం పుట్టపర్తికి బస్సులు కూడా వెళ్లని పరిస్థితి ఉండేది. అలాంటిది 1990 నాటికి ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్లు అందుబాటులోకి వచ్చాయి. ఎయిర్‌పోర్టు నుంచి ఇతర దేశాలతోపాటు, దేశంలోని అన్ని ప్రాంతాలకు విమానాలు తిరుగుతుంటాయి. సత్యసాయి మరణం తరువాత విమానాశ్రయం వినియోగం తగ్గింది. అయితే భవిష్యత్తులో ఇది పూర్తి స్థాయి విమానాశ్రయంగా మారుతుందని అక్కడి వారు చెబుతున్నారు. విమానాశ్రయం పుట్టపర్తి పట్టణానికి 4 కి.మీ దూరంలో ఉంది. దాదాపు 450 ఎకరాల విస్తీర్ణం, 2,230 మీ॥ రన్‌వే ఉంది.

ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్..

పుట్టపర్తిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం పేరిట 2000 నవంబర్ 23వ తేదీన దీనిని ప్రారంభించారు. ఇక్కడి నుంచి బెంగుళూరు, హైదరాబాదు, విశాఖపట్టణం, భువనేశ్వర్, ముంబయి, ఢిల్లీ తదితర దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు ఇక్కడి నుంచి రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక పుట్టపర్తి ఆర్టీసీ డిపో నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.

పుట్టపర్తిలో పలు సాగునీటి వనరులు

కొత్తగా ఏర్పాటు అయ్యే శ్రీ సత్యసాయి జిల్లాలో పలు సాగునీటి వనరులూ ఉన్నాయి. ముదిగుబ్బ మండలంలో యోగివేమన రిజర్వాయర్, పుట్టపర్తిలో చిత్రావతి, పెడబల్లి రిజర్వాయర్లు, హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలో పెనుకొండ వద్ద గొల్లపల్లి, బుక్కపట్నం మండలంలో మారాల, కదిరి ప్రాంతంలో చెర్లోపల్లి రిజర్వాయర్లు ఉన్నాయి. వీటితో పాటు అతిపెద్ద చెరువులు అయిన బుక్కపట్నం, ధర్మవరం చెరువులు ఈ జిల్లాలోకే వస్తాయి.

పుట్టపర్తికి రాజకీయ గుర్తింపు

పర్యాటక, అధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు తెచ్చుకున్న పుట్టపర్తి, రాజకీయంగానూ అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంది. 2009కి పూర్వం వరకు కేవలం మండల కేంద్రంగానే ఉన్న పుట్టపర్తి ఆ తరువాత పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంగా రూపాంతరం చెందింది. నల్లమాడ స్థానంలో పుట్టపర్తిని నియోజకవర్గ కేంద్రంగా మార్చారు. ఇప్పటి వరకు ఈ నియోజక వర్గానికి మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. జిల్లాలో ఎక్కువ మండలాలతో అతి పెద్ద నియోజకవర్గంగా పుట్టపర్తికి గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం నుంచి పలువురు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రులుగా పని చేశారు. అగిశం వీరప్ప నుంచి పల్లె రఘునాథరెడ్డి వరకు పలువురు క్యాబినెట్ మంత్రులుగా పని చేశారు. నూతనంగా ఏర్పడిన పుట్టపర్తి నియోజకవర్గంలో 2009, 2014, 2019లో మూడు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఇందులో రెండు సార్లు పల్లె రఘునాథరెడ్డి, ఒకసారి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు.

అభివృద్ధి దిశగా పుట్టపర్తి

పుట్టపర్తి ఎయిర్‌పోర్టు

పుట్టపర్తి సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన కలెక్టరేట్ కార్యాలయం

సవాళ్లను అధిగమిస్తూ పనులు
కొత్త ప్రాజెక్టుల కోసం ఎదురుచూపు
నూతన పరిశ్రమలపై యువత ఆసక్తి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సత్యసాయి జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి పుట్టపర్తి ప్రాంతం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది. జిల్లాకేంద్రం ప్రకటించిన తొలినాళ్లలో జిల్లా కేంద్రం పెనుకొండ, హిందూపురం చేయాలని ఆ ప్రాంతవాసులు ఆందోళనలు చేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం వీటిని పరిగణలోకి తీసుకోనట్టు కనిపిస్తోంది. ఇక రెవెన్యూ డివిజన్లలో మాత్రం ముందు నుంచే మార్పులు చేర్పులు చేస్తూనే వస్తోంది. మొదట ఇచ్చిన నోటిఫికేష్ కదిరి రెవెన్యూ డివిజన్ లేకుండా ధర్మవరం, పుట్టపర్తి, పెనుకొండ రెవెన్యూ డివిజన్లతో ఇచ్చారు. కదిరి నుంచి వ్యతిరేకత రావడంతో ధర్మవరం ఎత్తేసి కదిరి, పుట్టపర్తి, పెనుకొండ రెవెన్యూ డివి జన్లతో ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే అభ్యంతరాల్లో అత్యధికంగా రెవెన్యూ డివిజన్ ధర్మవరం ఉంచాలన్న విజ్ఞప్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తుది నోటపికేషన్ ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ నాలుగు రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లా ఏర్పాటు చేసింది. ఇందులో 32 మండలాలు ఈ జిల్లాలో ఉండనున్నాయి. 8,925.65 చదరపు కిలోమీటర్ల వైశ్యాలంతో పుట్టపర్తి జిల్లా ఏర్పాటవ నుంది. 17.22 లక్షల జనాభా దీని పరిధిలో ఉండనుంది.

సానుకూలతలు

అనంతపురం జిల్లా నుంచి విడిపోయి నూతంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాకు కొన్ని సానుకూలతలు, కొన్ని ప్రతికూలతలు ఉండనున్నాయి. సానుకూలతల్లో చూసినప్పుడు సత్యసాయి జిల్లానున్న ప్రాంతం ఇప్పుడిప్పుడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగానుంది. హిందూపురం ముందు నుంచి పారిశ్రామిక ప్రాంతంగానున్న విషయం తెలిసిందే. గడిచిన పదేళ్లలో పెనుకొండ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమ వచ్చింది. దానికి అనుబంధంగా అనేక చిన్న పరిశ్రమలూ ఉన్నాయి. దీంతో ఇతర పరిశ్రమలు కూడా ఇటువైపు చూస్తున్నాయి. నాసిన్, బెల్ పరిశ్రమలు ఏర్పాటు కోసం యువత ఎదురుచూస్తోంది. కర్నాటకకు సరిహద్దు కావడంతో ఐటి పరిశ్రమలు కూడా ఇటువైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు అనుకూలతలున్నాయి..

ప్రతికూలతలు

ఈ ప్రాంతానికి ప్రధానం అవరోధం సాగునీరు లేకపోవడం, నికరంగా సాగునీటిని అందించే ఒక్క ప్రాజెక్టూ ఈ ప్రాంతంలో లేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఉన్నా అత్యధికం ఉత్తర ప్రాంతానికే పరిమితమైంది. హంద్రీనీవా వచ్చినా ప్రధానమైన జలాశయాలు ఇక్కడే ఉన్నాయి. ఇక్కడికి కొంత వరకు దిగువకు వచ్చేందుకు వీలుంది. అయితే అక్కడ ప్రాజెక్టులు ఏవీ పెద్దవి లేవు. కదిరి, పుట్టపర్తి, మడకశిర వంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వర్షాధారంపైనే పంటలు అత్యధికంగా సాగవుతున్నాయి. వర్షాలతో పంటల్లేక వలసలు వెలుతున్న ప్రాంతాలు కూడా ఇవే అధికంగా ఉంటాయి. ఇవి ప్రధానంగా ఉండే ప్రతికూలంశాలు.

పర్యాటక ప్రదేశాలకు నిలయం సత్యసాయి జిల్లా

శ్రీ సత్య సాయి జిల్లాలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలున్నాయి. అందులో చారిత్రక కోటలు, కట్టడాలు, రాజభవనాలు, అత్యున్నతశిల్ప సంపదకు ఆలవాలమైన ఆలయాలు, సుందర జలపాతాలు, మెట్ల బావులు,అందమైన కోనేరులు ఎన్నో వున్నాయి.

హేమావతిలోని పురాతన ఆలయం

లేపాక్షి నందివిగ్రహం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మడకశిరకు 34 కిలోమీటర్ల దూరంలోని నోలంబ పల్లవుల రాజధాని- హేమావతి(ఒకనాటి హేంజేరు)లో అత్యద్భుతమైన ఆలయాలున్నాయి. అందులో సిద్దేశ్వర, దొడ్డేశ్వర మల్లేశ్వర, విరూపాక్షేశ్వర ఈ నాలుగు గుడులు ఒకే ప్రాంగణంలో వున్నాయి. చిత్రేశ్వర, సోమేశ్వర, ఆంజనేయస్వామి ఆలయాలు కూడా హేమావతిలో ఉన్నాయి. పెద్ద శివలింగాలకు ఆధ్యులు నోలంబపల్లవ ప్రభువులు. అత్యున్నత శిల్పాలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేసిన ప్రదేశం హేమావతి. అటువంటి గొప్ప ప్రదేశానికి ప్రచారం లేక వెలవెలబోతోంది. క్రీస్తు శకం 8, 9వ శతాబ్దాల్లో ఇక్కడ ఆలయాలు వెలసినట్టు పలు శాసనాలు చెబుతున్నాయి. హిందూపురం సమీపంలోని లేపాక్షి వీరభద్రాలయం సమున్నతమైన శిల్ప కళకు. తైలవర్ణ చిత్రాలకు ఎంతో ప్రఖ్యాతిగాంచింది. 'లేపాక్షి బసవయ్య లేచిరావయ్య' అని పాడిన అడివి బాపిరాజు గేయం ఎంతో స్ఫూర్తిదాయకం. లేపాక్షి వీరభద్ర స్వామి సుందర శిల్పం, ఆసియాలో కెల్లా పెద్దదైన తైలవర్ణ చిత్రం, నాగలింగం, భారత దేశంలో కెల్లా పెద్దదైన నంది విగ్రహం. వీటన్నిటి దృష్ట్యా లేపాక్షి కి యునేస్కో గుర్తింపు దక్కవలసి వుంది. అదేవిధంగా గోరంట్లలోని మాధవరాయల దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. ముఖ మండపం, మహా మండపంలోని శిల్పాలు ఎంతో నాజుకుగా ఉన్నాయి. సాళువ నరసింహారాయల కాలంలో రూపుదిద్దుకొని, శ్రీక్రిష్ణదేవరాయల కాలంలో విస్తరణకు నోచుకొన్న గోరంట్ల మాధవరాయల గుడి ఒక శిల్ప సదృశ్య కావ్యమని చెప్పవచ్చు. మేరెడ్డిపల్లి లోని వేణుగోపాలుని సన్నిధి ఎంతో సుందరంగా వుంది. చౌడమ్మ, నలనమ్మ, ఆంజనేయ స్వామి విగ్రహాలు రమణీయంగా వున్నాయి. పుట్టపర్తి లోని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మహా సమాధి సందర్శనకు దేశ విదేశాలనుంచి భక్తులు వస్తుంటారు. పుట్టపర్తి పరిసరం ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా చిత్రావతి నదిని సుందరీకరణ చేసి అందులో బోటింగ్ ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకట్టుకోవాలి. అంతేకాక బుక్కపట్నం చెరువు నిత్యం కష్ణా జలాలు తరలించి పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తయారు చేయాలి. శిల్పారామంలో మౌలిక వసతులతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా శిల్పాలను మరియు కాటేజ్ లను ఏర్పాటు చేయాలి. కదిరి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి లోని శిల్పకళ అత్యున్నతంగా వుంది. నలువైపులా ఎత్తైన రాజ గోపురాలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తాయి. స్వామి సన్నిధి విజయనగర శైలి అత్యున్నత శిల్ప దశకు నిదర్శనమని చెప్పవచ్చు. గూటిబయలులో గల తిమ్మమ్మ మర్రిమాను మహా మర్రిమానుగా ప్రపంచ ప్రసిద్ధి పొందింది.కటారుపల్లి వేమన సమాధి సందర్శనీయం. ఇక ఏడు ప్రాకారాలతో అలరారుతున్న పెనుకొండ కోట ఆంధ్రప్రదేశ్ లోని పెద్ద కోటల్లో ఒకటి. పెనుకొండ కోట చాలా గొప్పగా వుంది. అయితే కొన్నిచోట్ల కోట గోడలు కూలిపోయాయి, భవనాలు శిథిలావస్థకు చేరుకొంటున్నాయి. పెనుకొండ ఊరు వాకిలి ప్రధాన ప్రవేశ ద్వారానికి అతి సమీపంలో వున్న శాసనాలు పాడయ్యాయి. అంతేకాకుండా శ్రీక్రిష్ణదేవరాయల శాసనం వద్దనే చెత్తకుప్పవేసి ఆ శాసనం కనపడకుండా పోయేటట్టు చేశారు. ఇది శోచనీయం. అవిముక్తీశ్వరాలయం, రామభద్ర దేవాలయం, కాశి విశ్వేశ్వర సన్నిధి, అలనాటి రాజభవనం-గగనమహల్, పుష్కరిణులు, కొండమీద గల రాజభవనాలు, వీరన్నకొండ వంటి వాటిని పరిరక్షించాల్సుంది. చారిత్రక సంపదను భావితరాలకు వారసత్వంగా మనం అందించాలి వాటిని పరిరక్షించుకోవడానికి ప్రతి పౌరుడు పాటుపడాలి. ఈ ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. చారిత్రక ప్రదేశాలు-ఆలయాలపై మరింత సాహిత్యాన్ని ముద్రించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. వాటన్నిటినీ కలుపుతూ బృహత్తర పర్యాటక వలయాలను ఏర్పాటు చేయాలి.

పెనుకొండ కోట

తిమ్మమ్మ మర్రిమాను

శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్వి. మాధవరెడ్డి

సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలో శాంతి భద్రతలకు ఎవరైనా ఎలాంటి విఘాతం కలిగించిన ఉపేక్షించేది లేదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్వి మాధవరెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయంలేకుండా జీవించడానికి అనువైన వాతావరణం కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. హత్యలు, నేరాలకు పాల్పడిన ఏ కేటగిరీలో ఉన్న రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చామని అలాంటి వారు తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే జిల్లా బహిష్కరణ చేపడతానని హెచ్చరించారు. జిల్లాలో రౌడీ షీటర్ల కదిలకపై నిఘా ఉంచామని హద్దు దాటి అల్లర్లు అలజడులు పాల్పడినా, చెడుతనంతో ఇతరులకు ఇబ్బంది పెట్టిన ఉపేక్షించబోమని తెలిపారు. జిల్లాలోని పోలీసులు ప్రజల సమస్యలు పరిరక్షించే విధంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని దానికి అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. జిల్లాలో యువత మద్యానికి మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న : ఇటీవల జిల్లాలో గంజాయి విక్రయాలు పెరిగిపోతున్న నేపథ్యంలో మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు: గంజాయి అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా గట్టి నిఘా ఉంచాం. జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా గంజాయి క్రయవిక్రయాలు తగ్గాయి. గంజాయి సేకరించినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ క్రయవిక్రయాలు జరగలేదు. ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్ర ప్రదేశ్‌కు సరఫరా అవుతుండేది. దానికి అడ్డుకట్ట వేశారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టాం. గడిచిన ఐదు నెలలలో11 గంజాయి కేసులు నమోదు చేసి 54 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 51.62 కేజీల గంజాయిని సీజ్ చేశాం.

ప్ర : జిల్లాలో పెట్రేగిపోతున్న అసాంఘిక శక్తులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ఉక్కు పాదం మోపుతున్నాం. మద్యం అక్రమ రవాణా, గుట్కా, మట్కా, నాటుసారా గ్యాంబ్లింగ్, గంజాయి వంటివి అక్రమ రవాణా సాగించే వారిపై చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా వ్యాప్తంగా వివిధ నేరాలలో పట్టుబడిన 4293 వాహనాలను సీజ్ చేశాం. వాటిలో 159 వాహనాలను పబ్లిక్ యాక్షన్‌లో వేలం వేసి వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలలో జమ చేశాం. 2021 సంవత్సరం 970 నాటుసారా కేసులు నమోదు కాగా 625 మందిని రిమాండ్ పంపాం. 2022లో 714 కేసుల్లో 295 మంది నిందితులపై కేసు నమోదు చేశాం. గడచిన ఐదు నెలలలో మట్కా ఆడే వారిపై 215 కేసులు గాను 376 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 36 85,661 రూపాయల నగదు సీజ్ చేశాం. క్రికెట్ బెట్టింగులపై 27 కేసులు నమోదు చేయగా 118 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 68,83195 రూపాయలు స్వాధీనం చేసుకున్నాం. చేశాం. గ్యాంబ్లింగ్ ఆడే వారిపై 1229 కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి7681888 రూపాయలు సీజ్ చేశాం.

ప్ర : జిల్లాలో శాంతిభద్రతలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం. అవసరమైనచోట్ల సిబ్బందిని ఏర్పాటు చేసి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు చేపడుతున్నాం. గడచిన ఐదు నెలల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 365 కేసులు నమోదు చేశాం. వారి వాహనాలను సీజ్ చేశాం. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 711 రోడ్డు ప్రమాదాలపై కేసులు నమోదు చేయగా వాటిలో 449 మంది మృతిచెందారు. 838 మందికి గాయాలయ్యాయి.

4) నాటు సారా, కర్నాటక మద్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నాటుసారా, కర్నాటక మద్యాన్ని అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. అంతర్రాష్ట్ర సరిహద్దులలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి నిఘా ఉంచాం. శ్రీ సత్య సాయి జిల్లా సరిహద్దు ప్రాంతంగా కర్నాటక 250 కిలోమీటర్ల పరిధిలో ఉన్నందున జిల్లాలో మద్యం అక్రమ రవాణా చేయడానికి అనుకూలంగా ఉంది. దీంతో అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను తనిఖీలు చేసి పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 20 గ్రామాల్లో నాటుసారా తయారు చేసే వారిని గుర్తించాం. వారిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నాటుసారా తయారు చేయకుండా దానిని వినియోగించకుండా చర్యలు చేపడుతున్నాం.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి
ఎమ్మెల్యే, పుట్టపర్తి

పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి ఆరు మండలాలకు వ్యవసాయ, త్రాగునీటి కోసం 193 చెరువులకు నీటిని నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గారికి ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు...

కురుమాల రవిచంద్రారెడ్డి
జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు,
నల్లమాడ (మం), శ్రీ సత్యసాయి జిల్లా

వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
రాష్ట్ర ముఖ్యమంత్రి

గుమ్మనూరు జయరాం
జిల్లా ఇన్‌చార్జీ మంత్రి

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రతి అక్షరం ప్రజా పక్షంగా నిలుస్తూ, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటుతూ దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి పత్రిక 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుకుంటూ...

దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి
ఎమ్మెల్యే, పుట్టపర్తి నియోజకవర్గం.

ప్రకృతి పరిరక్షణకై గ్రీన్ భారత్ ఫౌండేషన్ పోరాటంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో విరివిగా చెట్లు పెంపకం, పచ్చదనం పెంపొందించడం రైతులను, రైతు కూలీలు, కార్మికుల కోసం సంస్థ చేయూత లో భాగంగా ఎంతో మంది ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులతో ప్రసంశలు పొందడమేకాక రెండు జాతీయ పురస్కారాలు 24 రాష్ట్ర స్థాయి అవార్డులు పొంది శ్రీసత్యసాయి సేవలో పునీతులు అవ్వడానికి శ్రీ సత్యసాయి జిల్లా కార్యాలయం ప్రారంభించి జిల్లా కేంద్రంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నం.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

రెడ్డి వారి శంకర్ నారాయణ
గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్,
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

అనునిత్యం ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవంతో పాటు...నల్లమాడ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు అందరికి హృదయపూర్వకశుభాకాంక్షలు

సోమగట్టు భాస్కర్‌రెడ్డి
ప్రధానోపాధ్యాయులు, జెడ్పీహెచ్ఎస్, నల్లమాడ
జిల్లా సాధారణ పరీక్షా మండలి (డిసిఈబి) సెక్రటరీ, నల్లమాడ



సత్యసాయిబాబా

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజాశక్తి దిన దినాభివృద్ధి చెందుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతూ, 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు...

కీ।।శే।। సత్యప్రకాష్

సురేష్ కుమార్
కరస్పాండెంట్,
మంగళకర ఎడ్యుకేషనల్ ట్రస్టు సిబ్బంది,
జగరాజుపల్లి, పుట్టపర్తి మండలం - సత్యసాయి జిల్లా.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి

దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి
ఎమ్మెల్యే, పుట్టపర్తి

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...

జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

పూజారి తిరుపాల్ నాయక్
వై.ఎస్.ఆర్.సి.పి ఎస్.టి సెల్ జిల్లా అధ్యక్షులు,
పెడపల్లి, పుట్టపర్తి (మం),
శ్రీ సత్యసాయి జిల్లా.

జై తెలుగుదేశం

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
మాజీ ముఖ్యమంత్రి

నందమూరి తారకరామారావు

నారా లోకేష్
మాజీ మంత్రి

నందమూరి బాలకృష్ణ
ఎమ్మెల్యే, హిందూపురం

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు, అధికారులకు, పజాప్రతినిధులకు, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు...

పాముదుర్తి సంగా సుధాకర్
పుట్టపర్తి

అంతర్జాతీయ గుర్తింపు కేంద్రంగా పుట్టపర్తి

పుట్టపర్తి ఈ పేరుకు ప్రపంచంలోనే గుర్తింపు ఉంది. సత్యసాయిబాబా నడయాడిన పుట్టపర్తి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. సత్యసాయి బోధనలు, సేవా కార్యక్రమాలు విశ్వవ్యాప్తిమయ్యాయి. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ప్రపంచ పటంలో పుట్టపర్తి ప్రముఖ కేంద్ర బిందువుగా మారింది. కనీస వసతులు కరువై అటవీ ప్రాంతంలో కొండ గుట్టల నడుమ ఉన్న ఒకనాటి కుగ్రామమైన పుట్టపర్తి విశ్వవ్యాప్త ఆధ్యాత్మిక భక్తులు, పర్యాటకులకు నిలయంగా మారింది. స్వాతంత్య్రం వచ్చిన 18 ఏళ్ల తర్వాత ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారంటే అప్పట్లో ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతోంది. బస్సు ముఖమే ఎరుగని ఈ ప్రాంతానికి నేడు జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది బస్సులు తిరుగుతున్నాయి. రైలు, విమాన సౌకర్యాలూ ఏర్పడ్డాయి. దేశ విదేశాల నుంచి రోజూ వందలాది మంది భక్తులు సందర్శన నిమిత్తం వస్తుంటారు.

అబ్బురపరిచే కట్టడాలు
స్ఫూర్తిదాయకంగా ట్రస్టు సేవా కార్యక్రమాలు

పుట్టపర్తిలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి

ప్రజాశక్తి-పుట్టపర్తి

పుట్టపర్తి ప్రాంతం పేరు కాగ, సత్యసాయి బాబా వ్యక్తి పేరు. కాల క్రమంలో ఈ రెండు ఏకమై పుట్టపర్తి సత్యసాయి బాబాగా మారాయి. 1925 నవంబర్ 23న ఈశ్వరమ్మ, వెంకమరాజు దంపతులకు రెండో సంతానంగా సత్యనారాయణ రాజు జన్మించారు. 14వ ఏటనే తాను సత్యసాయి బాబా అని ప్రకటించుకున్నారు. బాబా సోదరులు శేషమ రాజు ఉరవకొండలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండగా అక్కడ కొన్నిరోజులు గడిపిన బాలసాయి పుట్టపర్తికి చేరుకుని అక్కడే ఆధ్యాత్మిక బోధనలతో భక్తులను ఆకట్టుకున్నారు. ప్రపంచంలో ఎన్నో పుణ్య క్షేత్రాలున్నా పుట్టపర్తిలోని ప్రశాంత నిలయం మానసిక ప్రశాంతతకు పెట్టింది పేరుగా నిలిచింది. బాబా వల్ల ప్రపంచ పటంలో అనంతపురం జిల్లాకు ప్రత్యేక చోటు దక్కింది. ప్రపంచంలో 186 దేశాల్లో సత్యసాయి సేవా సమితులు నేడు పనిచేస్తున్నాయి. ప్రతి ఏటా నవంబర్ 23న సత్యసాయి బాబా జన్మదిన వేడుకల సందర్భంగా అంతర్జాతీయ మహాసభలు జరుగుతుంటాయి. బాబా బతికున్నప్పుడు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రధాన మంత్రులు, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన న్యాయమూర్తులు, వివిధ కళా రంగాలకు చెందిన వ్యక్తులు, క్రీడాకారులు ఇలా అన్ని రంగాలకు చెందిన వారు సాయి దర్శనానికి వచ్చేవారు. విదేశీయులు, స్వదేశీయులు తమకు ఇష్టమైన పండుగలను బాబా సన్నిధిలో సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

సందర్శన క్షేత్రంగా పుట్టపర్తి

సత్యసాయి 2011 ఏప్రిల్ 24న అనారోగ్యంతో చనిపోయారు. అప్పట్లో సత్యసాయి లేని జీవితాన్ని ఊహించుకోవడానికే భయపడిన ఈ ప్రాంత వాసులు తమ వ్యాపారాలు ఏమైపోతాయోనని ఆందోళనకు గురయ్యారు. బాబా ఉన్న సమయంలో కనీసం వందలాది మందికి రోజూ ఉపాధి కలిగేది. బాబా మృతి చెందిన తర్వాత రెండేళ్ల పాటు పుటపర్తిలో అనిశ్చితి ఏర్పడినప్పటికీ తరువాత అందులో మార్పు చోటు చేసుకుంది.

ఆకట్టుకునే కట్టడాలు..

పుట్టపర్తి ముఖద్వారం

పుట్టపర్తిలో నిర్మించిన అనేక ప్రదేశాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఇందులో చైతన్యజ్యోతిని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. రూ.50 కోట్ల వ్యయంతో హిల్‌వ్యూ స్టేడియం పక్కన సింగపూర్, మలేషియా దేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు దీనిని నిర్మించారు. మ్యూజియం ముందు భాగాన రకరకాల ఫలకాలు, ఆపైన రాతి బంతుల వాటర్ ప్రెషర్ ఫౌంటేన్‌లు, తర్వాత ఆటోమెటిక్ ప్రవేశ ద్వారాలున్నాయి. మ్యూజియంలో భారతదేశ సాంప్రదాయ, సాంస్కృతిక, హిందూ ధర్మాలను తెలిపే చిత్రాలతో పాటు, షిర్డీసాయి బాబా మహిమలు, బౌద్ధ, జైన, ఏసుక్రీస్తు, అల్లా మహిమలు తెలిపే చిత్రాలున్నాయి. వీటిని పర్యాటకులు సందర్శి స్తుంటారు. దేశంలో వివిధ నగరాల్లో మాత్రమే నిర్మించిన నక్షత్రశాలలు ఉన్నాయి. అలాంటి అరుదైన నక్షత్రశాల పుట్టపర్తిలో ఉండటం విశేషం. ఈ నక్షత్రశాలలో విశ్వం పుట్టుక, నక్షత్ర, సూర్య, చంద్ర మండలాలను తిలకించే అవకాశం ఉంది. ఖగోళం, దాని చుట్టూ తిరిగే గ్రహాలు, పాలపుంతలు, తోకచుక్కలు, ఉల్కలు, ఉరుములు, గ్రహాల పరిభ్రమణం తదితర విశేషాలు వీక్షించవచ్చు. సత్యసాయి జన్మదిన వేడుకలు జరుపుకునే హిల్‌వ్యూ స్టేడియం పర్యాటకులకు మరొక ఆకర్షణగా నిలుస్తోంది. స్టేడియం పడమట భాగాన ఎత్తైన గుట్టలు ఉన్నాయి. 50 అడుగుల హనుమాన్, గోపాలక్రిష్ణుడు, 40 అడుగుల శివుని తపస్సు విగ్రహం, జలధార, గంగా ప్రవాహ, ఏసుక్రీస్తు, బుద్ధుడు, షిర్డీసాయి విగ్రహాలు స్టేడియం చుట్టూ నిర్మించారు. ప్రతి ఏటా సత్యసాయి విద్యా సంస్థల విద్యార్థులు జనవరి 11న వారి క్రీడా నైపుణ్యాలను ప్రదర్శిస్తుంటారు. పుట్టపర్తిలో మరో ఆకర్షణగా ఇండోర్ స్టేడియం. రూ.20 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఇందులో బ్యాట్‌మింటన్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్ బాల్ తదితర క్రీడలు నిర్వహిస్తుంటారు. సత్యసాయి కళాశాల, రైల్వేస్టేషన్, విమానాశ్రయం, సత్య సాయి విశ్వవిద్యాలయం తదితర స్థలాలను సందర్శకులు సందర్శిస్తుంటారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పరంగా చిత్రావతి నదిలో రూ.14.50 కోట్లతో చెక్‌డ్యాం నిర్మించి అందులో సత్యసాయి విగ్రహాన్ని నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నారు.

విద్యా, వైద్యానికి ప్రాధాన్యత..

సత్యసాయి ట్రస్టు ఆవిర్భావం నుంచి విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాలను ప్రజలకు అందించేందుకు విశేష కృషి చేస్తోంది. బాబా నిర్మించిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పేదల పాలిట వైద్యవృక్షంగా మారిందని చొప్పొచ్చు. ప్రపంచంలోనే ఎంతో గుర్తింపు పొందిన ఈ ఆస్పత్రిలో అతి కీలకమైన గుండె, కన్ను, ఆర్థోఫెడిక్, కాలేయం, శ్వాసకోశ తదితర శస్త్ర చికిత్సలను ధనిక, పేద కుల, మతాల బేధం లేకుండా అందరికీ ఆధునిక వైద్యం ఉచితంగా అందించడం ఈ ఆస్పత్రి ప్రత్యేకత. 150 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో సుమారు రూ.350 కోట్లతో 1992లో దీనిని నిర్మించారు. ఇక్కడికి రోజూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది రోగులు చికిత్సల నిమిత్తం వస్తుంటారు. సత్యసాయి ట్రస్టు విద్యకు కూడా పెద్దపీట వేసింది. అనంతపురం, కర్నాటకలోని బృందావన్, పుట్టపర్తి క్యాంపస్‌లు సత్యసాయి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుపుతున్నారు. తాగునీటి కోసం సత్యసాయి ట్రస్టు కోట్లాది రూపాయలు వ్యయం చేసి ఎందరో దాహార్తిని తీర్చింది. జిల్లాలోనే కాక తూర్పు, పశ్చిమ గోదావరి, మెదక్, శ్రీకాకుళం, తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం సత్యసాయి తాగునీరు అందించారు. బాబా ఆశయాలకు అనుగుణంగా ఇటీవల సత్యసాయి ట్రస్టు నిత్యాన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పుట్టపర్తిలోని మ్యూజియం

పుట్టపర్తిలోని నక్షత్రశాల

పుట్టపర్తిలోని సత్యసాయి మందిరం